# పతనము

శ్రీమతి కనుపర్తి వరలక్ష్మమ్మగారు

౧

అపరదేశపు టగ్నిగాడ్పులు
విపులయార్యావర్త మంతట
రెపరెపంచును వీచి సత్కులకు
రేపె నవభావముల్.

౨

వింతవింతల తలపుదొంతులు
విసరువిసరుకు ఎగిరివచ్చుచు
శాంతమతులౌ భరతమహిళల
స్వాంతముల కలచెన్.

౩

ఉత్కృష్టతంబగు ధర్మమునకై
యసువులే యొసఁగిచ్చిన పర
త్యాగశీలల గన్నభూమిని
సాగె నవభావముల్.

౪

పరిణయంబుల పట్టు సడలిచి
ప్రణయస్వేచ్ఛకు ప్రభుతనొసగి
పూతచరితలు ప్రోగుచేసిన
ఖ్యాతి దూల్చిరహా!

౫

సంతువలననే గతులు గలవని
చాటిచెప్పిన భరతదేశము
సంతులేకనె సౌఖ్యమందగ
సాధనంబులగాంచెన్.

౬

కళలకొరకై తరుణసతులౌ
నళిననేత్రలు నాట్యవేదిక
నటనసేయుట సతులయశమున
కంటె నీలిమల్.

౭

ఉజ్వలంబగు భర్తృభక్తిని
ప్రజ్వలంబగు నగ్గిరాసిలో
తనువుబాసిన తరుణిసీతలు
తారుమారయ్యెన్.

౮

చల్లబడియెను సాధ్వీధర్మము
నల్లబడియెను సతులకీర్తులు
చెల్లరే! యీయపరగాడ్పుల
శౌర్య మేమయ్యెన్.

౯

అన్యపురుషుల కన్నుగవకు
మాన్యమగు తమగాత్రశోభను
చూపనోపక చిచ్చుజొచ్చిన
శీల మేమయ్యెనో?

౧౦

ప్రాణనాథుని ప్రాణములకై
ప్రౌఢవాక్కుల నాదిలాడియు
దండధరుని మెప్పించిన యా
దార్ఢ్య మేమయ్యెనో?

౧౧

సెగలుపొగలును నింగినంటగ
భగభగంచును మండునగ్గిలో
చొచ్చి వెడలిన సీతశీలము
విచ్చె నేమొకో?

౧౨

నీతిబద్ధము జాతిబద్ధము
పూతచరితల పుణ్యజన్మలు
చెఱగిపోవును చిత్తసీమ
చెల్లరే! యికన్.

౧౩

భరతమహిళల మహితతేజం
బరరే! ఎంత దీప్తమంచును
నక్కజంబుగ నన్యదేశజు
లరయజాల రికన్.